సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

పోలీస్ పహారాలో గ్రామసభలు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

యాదగిరిగుట్ట, జనవరి 24 : గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలను పోలీసుల పహారాలో నిర్వహిస్తున్నారని బీఆ ర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య మండిపడ్డారు. పట్టణంలోని పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసే విధంగా సభలు జరు గుతున్నాయని, ఈ సభల్లో ఎలాంటి స్పష్టత లేదన్నారు. గ్రామాల్లో అసలు ఎంత మందికి ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్కా ర్డులను మంజూరు చేశారో చెప్పకుండానే సభ లను ముగిస్తున్నారన్నారు. కేవలం దరఖాస్తు చేసుకున్న జాబితాను చదవడానికే సభలు నిర్వహించినట్లుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఉపాధిహామీకి లింక్ చేయడమేంటనే ప్రశ్నించారు. గతేడాది డిసెం బర్ 28న ప్రజాపాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని, నవంబర్ 9న కులగణన చేపట్టి వచ్చిన నివేదికతో పథకా లను అమలు చేస్తామన్న సీఎం రేవంత్రెడ్డి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. 6 గ్యారెంటీల అమలుకు ఆరడజను సార్లు దర ఖాస్తులు స్వీకరిస్తారా అని మండిపడ్డారు. గ్రామసభల్లో ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలు, అధి కారులు, కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిల దీస్తుంటే తప్పించుకునే ప్రయత్నం చేశార న్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గ్రామస భల్లో పది నిముషాలు కూడా ఉండకుండా వెనుదిరుగుతున్నారని చెప్పారు. ఏ ఒక్క పథకం కూడా ఆచరణలోకి రాదన్న స్పష్టత ప్రజలకు వచ్చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసమే గ్రామ సభలు పెట్టా రని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం కావా లని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీల పేరుతో ప్రకటించిన 421 పథకాలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడు తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆ ర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నర హరి, నాయకులు గడ్డం చంద్రం, ఆరె శ్రీధర్, కొన్యాల నర్సింహారెడ్డి, వాసం రమేశ్, కర్రె శేఖర్, శ్రీదర్, రాజు, కార్తీక్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : కొలనుపాకలో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ను నిలదీస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం) గ్రామసభలో ప్రభుత్వ పథకాల అమలుపై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను నిలదీస్తున్న గ్రామ ప్రజలను అడ్డుకుంటున్న పోలీసులు

యాదగిరిగుట్ట : మైలారిగూడెంలో అధికారులను నిలదీస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు

హోరెత్తిన నిరసనలు

- చివరిరోజు గ్రామసభల్లో ఆందోళనలు, ధర్నాలు
- ఆత్మకూర్ (ఎం)లో ప్రభుత్వ విప్ బీర్లకు నిరసన సెగ
- యాదగిరిగుట్టలో అధికారులను నిలదీసిన కాంగ్రెస్ నాయకులు
- చౌటుప్పల్లో మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లేకుండానే సభ

ఆలేరురూరల్, జనవరి 24 : మండలం లోని కొలనుపాక, పటేల్గూడెం, శారాజీపేట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామస భల్లో నిరసనలు హోరెత్తాయి. కార్యక్రమంలో అధికారులు గోపాల్, ఎంపీడీఓ సత్యాంజ నేయ ప్రసాద్, ఏఓ శ్రీనివాస్, ఏఈఓ శివకు మార్ ఉన్నారు.

రాజాపేట : మండల కేంద్రంతో పాటు కుర్రారం, పారుపల్లి గ్రామాల్లో సభలు కొనసా గాయి. రాజాపేటలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు రాలేదని గ్రామ స్తులు అధికారులను నిలదీశారు. మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, తాసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కిషన్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో జరి గిన గ్రామసభలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై మాట్లాడుతూ పథకాలను విడుతల వారీగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి రాజారాం, తాసీల్దార రవికుమార్, ఎంపీడీఓ రాములునాయక్, డీటీ షఫియోద్దీన్ పాల్గొ న్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల అయిల్యను నిలదీత

ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నా కూడా మళ్లీ దరఖా స్తులు చేసుకోవడమేంటని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను ఆత్మకూర్(ఎం)లో ప్రజలు నిలదీశారు. ఈనెల 26 నుంచి అమలు చేయ నున్న 4 పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ఒకే దఫాలో అందించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు పూర్తిగా వినే వరకు ప్రభుత్వ విప్ గ్రామసభ నుంచి వెళ్లిపోవ ద్దంటూ గ్రామస్తులు కోరడంతో కాంగ్రెస్, బీఆ ర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. అదే విధంగా పారుపల్లిలో పథకాల జాబితాలో అనర్హుల పేర్లున్నాయని గ్రామస్తులు అధికారు లను నిలదీశారు. టీ రేపాక, సారగండ్లగూడెం, తుక్కాపురం గ్రామాల్లో కూడా సభలు జరి గాయి.

గుండాల : మండల కేంద్రంలో గ్రామస భలో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. గ్రామసభలో బీర్ల అయిలయ్య మాట్లాడుతుం డగా తనకు పింఛన్ అందించాలని అదే గ్రామానికి చెందిన శ్రీపతి లక్ష్మీ అనే వృద్ధు రాలు ప్రభుత్వ విప్ చేతులు పట్టుకొని విలపిం చింది. కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, జడ్పీ సీఈఓ శోభారాణి పాల్గొన్నారు.

ప్రొటోకాల్ గాలికి వదిలారు : బీఆర్ఎస్

మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో అధికారులు ప్రొటోకాల్ను గాలికి వదిలేశారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎండీ.ఖలీల్ ఆరోపించారు. వేదికపై కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టి సభ గౌరవాన్ని తగ్గించారని విమ ర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సభ లాగా చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు.

తుర్కపల్లి : మండల కేంద్రంతో పాటు మాదాపురం, పల్లెపహాడ్, గంధమళ్ల, ముల్క పల్లి, వాసాలమర్రి, రుస్తాపురం, మోతీరాం తండాల్లో గ్రామసభలు నిర్వహించారు. తుర్క పల్లి, మాదాపురంలో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్కార్డులు మంజూరయ్యాయని స్థానికులు అధికారులను నిలదీశారు. 30 మంది రేషన్కార్డు అర్హుల పేర్లు చదివి వినిపిం చగా ఒక్కసారిగా గందరగోళం నెలకొన్నది. ఏ పథకంలోనూ తన పేరు లేదని తుర్కపల్లిలో ఓ మహిళ కన్నీరు మున్నీరైంది.

అధికారులను నిలదీసిన కాంగ్రెస్ నాయకులు

యాదగిరిగుట్ట : అధికారంలోకి వచ్చినా పథ కాలు మాత్రం అందడం లేదని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే అధికారులను నిల దీశారు. మండలంలోని మైలారిగూడెం గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 33 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా కేవలం 13 మంది పేర్లు మాత్రమే జాబితాలో వచ్చాయి. ఇందులో కూడా కొంత మందికి వ్యవసాయ భూములున్నాయని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. ఇంతకీ ఎంత మందికి వస్తాయో చెప్పాలని బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మారెడ్డి కొండల్రెడ్డి అధికారులను ప్రశ్నించారు.

మోటకొండూర్ : మండలంలోని వర్టూర్ గ్రామసభలో ప్రజలు ఆందోళన చేపట్టారు. అర్హుల జాబితా తప్పుల తడకగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇంటింటికి వచ్చి అధికారులు ఫోటోలు తీసుకెళ్లిన తరువాత కూడా జాబితాలో పేర్లు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఒక వైపు గొడవ జరుగుతున్నా అధికారులు సభను నిర్వ హించి ముగించారు.

ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వం

బొమ్మలరామారం : గ్రామసభల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుం దని సీపీఎం మండలాధ్యక్షుడు ర్యాకల శ్రీశైలం అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహిం చగా అనర్హుల పేర్లు జాబితాలో రావడంతో ఆయన అధికారులను ప్రశ్నించారు. కార్యక్ర మంలో ఎంపీఓ మాలిని, మధు సూదన్రెడ్డి, ప్యారారం వెంకటేశ్, మంద రాజు, ఆరిఫ్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని ఆకు తోటబావితండా, నమాత్పల్లి, పచ్చర్లబోడు తండా, వడపర్తి గ్రామాల్లో సభలో నిర్వహిం చారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీఓ కృష్ణారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

'అర్హులను ఏ లెక్కన ఎంపిక చేశారో చెప్పాలి'

వలిగొండ : మండలంలోని పహిల్వాన్ పూర్, వెల్వర్తి, అరూరు, వేములకొండ, జాలు కాల్వ, నెమిలకాల్వ, ప్రొద్దటూర్ గ్రామాల్లో సభలు జరిగాయి. పహిల్వాన్పూర్, వేముల కొండ, వెల్వర్తి, అరూరు గ్రామాల్లో పోలీస్ బందోబస్త్ మధ్య సభ నిర్వహించారు. అర్హుల జాబితాను ఎవరు తయారు చేశారో, ఏ ఎక్కన ఎంపిక చేశారో చెప్పాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. దీంతో అధికారులు నీళ్లు నమిలారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, తాసీల్దార్ శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని జైనపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించగా సంక్షేమ పథకాలకు అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని గ్రామస్తులందరూ లేచి అధికారులపైకి దూసు కెళ్లారు. మండలంలోని రావిపహాడ్, మక్తానం తారం, ఎర్రబెట్టె తండా, నీల తండా, మీది తండా, రాములగుండ్ల తండాల్లోనూ సభలు నిర్వహించారు.

భూదాన్పోచంపల్లి : మండలంలోని శివారె డ్డిగూడెం, భీమనపల్లి, ఇంద్రియాల, పిల్లాయి పల్లి, దేశ్ముఖి, మున్సిపల్లోని ముక్తాపూర్, ప్రకాశ్నగర్, లక్ష్మణ్నగర్ కాలనీలో సభలు నిర్వహించారు. అర్హుల జాబితా తప్పుల తడ కగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వ రనాయక్, ఇన్చార్జి తాసీల్దార్ నాగేశ్వర్రావు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లేకుండానే సభ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 13వవా ర్డులో గ్రామసభ రసాభాసగా మారింది. మున్సిపల్ చైర్మన్ రాజు, కమిషనర్ నర్సింహా రెడ్డి, కౌన్సిలర్ సుల్తాన్ రాజు లేకుండానే సభ నిర్వహించడాన్ని వార్డు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. నిర్వహిస్తున్న అధికారులపై మండిపడ్డారు. వార్డు సమస్యలను పరిష్కరిం చిన తర్వాతే సభ ఏర్పాటు చేయాలని ధర్నాకు దిగారు. చైర్మన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కమిషనర్ సభకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని తుంబావి తండా, వావిళ్లపల్లి, సర్వేల్, మర్రి బావి తండా, వాచ్యతండా, వెంకంబావి తండాల్లో సభల నిర్వహించారు. గతంలోనే దరఖాస్తులు చేశామని మళ్లీ ఎందుకు చేయా లని అధికారులను ప్రశ్నించారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని జై కేసారం, డి.నాగారం, కొయ్యలగూడెం, పంతంగి, మల్కాపురం గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రజలు అధికారులను ప్రశ్నించారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు, వెల్లంకి గ్రామంలో జరిగిన గ్రామసభల్లో భువ నగిరి ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి, నకిరే కల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.

మోటకొండూర్ మండలంలోని వర్టూరులో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

వలిగొండ : పహిల్వాన్పూర్ గ్రామసభలో అర్హుల జాబితాలో నా పేరెందుకు లేదని అధికారులను ప్రశ్నిస్తున్న వృద్ధురాలు

బీబీనగర్ : జైనపల్లి గ్రామసభలో అనర్హులను ఎంపిక చేశారని అధికారులను అడుగుతున్న గ్రామస్తులు

కలెక్టరేట్ వద్ద ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు నిర్వహించే ధర్నా ప్రదేశాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ట్రిపుల్ ఆర్ నిర్వాసితుల ధర్నాకు బీఆర్ఎస్ మద్దతు

భువనగిరికలెక్టరేట్, జనవరి 24 : నేడు కలెక్టరేట్ ఎదుట ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మా ణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులు చేస్తున్న ధర్నాకు బీఆర్ఎస్ మద్దుతు ఉంటుం దని పార్టీ పట్టణ, మండల శాఖ అధ్యక్షులు ఏవి, కిరణ్కుమార్, జనగాం పాండు అన్నా రు. ధర్నా నిర్వహించనున్న ప్రదేశాన్ని శుక్ర వారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు పరిశీలించి మాట్లాడారు. ధర్నాకు మాజీ మంత్రి తన్నీరు హరీశ్రావు, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మన్, ట్రిపుల్ ఆర్ నిర్వాసితుల కన్వీనర్ చింతల దామోదర్రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్రెడ్డి, పెంట నితీశ్ తదితరులున్నారు.

చౌటుప్పల్ : కలెక్టరేట్ ఎదుట నేటి ఉద యం 10 గంటలకు ట్రిపుల్ ఆర్ నిర్వాసితుల ఐక్యవేదిక సమక్షంలో అఖిలపక్షం ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్రెడ్డి, నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గుజ్జుల సురేందర్రెడ్డి, దబ్బేటి రాములు గౌడ్, మారుపాక లింగం గౌడ్, వెంకటేశ్ యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, ప్రకాశ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సంద గళ్ల మల్లేశ్ గౌడ్, బోగయ్య, నాగవెళ్లి దశరథ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామన్నపేట : కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్రెడ్డి ఒక ప్రకట నలో పిలుపునిచ్చారు.

జిరాక్స్ కాగితాలకే ప్రజాపాలన పరిమితం : బీఆర్ఎస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు చింతకింది కిరణ్

భూదాన్పోచంపల్లి, జనవరి 24 : గ్రామసభల పేరుతో ప్రభు త్వం ప్రజలను అయోమయానికి గురిచేస్తుందని, ప్రజాపాలన జిరాక్స్ కాగితాలకే పరిమితమవు తుందని 13వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చింతకింది కిరణ్ అన్నారు. 13వ వార్డులో శుక్ర వారం ఆయన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ పలు సర్వేల పేరుతో అర్హుల వివరాలు తీసుకొని కొందరి పేర్లే జాబి తాలో ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. జాబితాలో పేర్లు రాని వారిని మళ్లీ దరఖాస్తు చేసు కోమంటున్నారని, ఎన్నిసార్లు దరఖాస్తులు తీసుకుంటారో చెప్పాలన్నారు. నాయకులు వంగూరి పెంటయ్య, పగిడిమర్రి రాజు ఉన్నారు.

అర్హుల ఎంపికలో అవకతవకలపై విచారణ జరుపాలని వినతి

మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్కు వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు, జనవరి 24: ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్కార్డు లబ్ధిదా రుల ఎంపికలో అవకతవక లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మున్సిపల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్కు పార్టీ నాయకులు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శంగా చేయలేదని, దీంతో గ్రామసభలు గందరగోళంగా మారాయని ఆరోపించారు. విచారణ జరిపి అర్హుల పేర్లు వచ్చేలా చూడాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పట్టణ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, నాయకులు మర్రి అనిల్కుమార్, కూరెళ్ల పరమేశ్, చేతరాశి వెంకన్న, ఎం శ్రీను, ఇంద్ర శేఖర్, శ్రీను, అశోక్, రమేశ్, నరేశ్, మత్స్యగిరి పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు

యాదగిరిగుట్ట : జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న క్లిన్ఆక్సీ సీఈఓ సతీశ్

యాదగిరిగుట్ట, జనవరి 24 : మండలంలోని వంగపల్లిలో గల స్వామి వివేకానంద ఫార్మసీ కళా శాలలో శుక్రవారం జాతీయ సదస్సును నిర్వ హించారు. ఈ సద స్సులో క్లిన్ఆక్సీ సీఈఓ సతీశ్ వేమవరపు, ప్రతిని ధులు డాక్టర్ కే. రమా కాంత్, రవితేజ పాల్గొని ఫార్మసీ విద్యా ప్రముఖత, క్లినికల్ ట్రయల్స్, డేటా మేనేజ్మెంట్, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగ తులు ఫార్మా విద్యార్థులకు క్లినికల్ రీసెర్చ్, ఫార్మకోవిజిలెన్స్, రేగ్యులేటరీ అఫైర్స్, ఫార్మా ఇండస్ట్రీ ఉద్యోగాలు సాధించడానికి ఉపయోగపడుతుందని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అనిత, సెక్రటరీ వెంకట్రెడ్డి, డైరె క్టర్ ఉదయకుమార్రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ హేమమాలిని, అధ్యాపకులు మత్స్యగిరి, ఏఓ వేణు గోపాల్రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుడికి గాయాలు

రామన్నపేట, జనవరి 24 : మండల కేంద్రంలో విద్యుత్ లైన్ను మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి పడి కార్మికుడికి శుక్రవారం గాయాలయ్యాయి. కనగల్ మండలం తొర్ర గల్లు గ్రామానికి చెందిన మనోహర్ ప్రైవేటు విద్యుత్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. రామన్నపేట పట్టణ కేంద్రంలో శుక్రవారం సాయంత్రం లూస్ లైన్ల కింద అదనపు స్తంభాలు వేసే పని చేస్తుండగా ప్రమాదవశాత్తు స్తంభం పైనుంచి జారి పడి తీవ్ర గాయాలయ్యాయి. స్థాని కులు గమనించి చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం నలగొండలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

బ్లడ్ శాంపిల్స్ తీసుకెళ్లే డ్రోన్ను కలెక్టర్ పరిశీలన

గుండాల పీహెచ్సీలో డ్రోన్ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ ఎం.హనుమంతరావు

గుండాల, జనవరి 24 : మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రక్త నమూనా లను డ్రోన్ ద్వారా ఎయి మ్స్కి పంపే విధానాన్ని ప్రభుత్వ విప్ బీర్ల అయి లయ్య, కలెక్టర్ ఎం.హను మంతరావు పరిశీలించారు. అధికారులు రోగుల నుంచి సేకరించిన శాంపిల్స్ను సత్వర ఫలితాల కోసం బీబీనగర్ ఎయిమ్స్కి పంపే విధానాన్ని వారికి వివరించారు. మండల పీహెచ్సీలో ప్రతి శుక్రవారం డ్రోన్ అందుబాటులో ఉంటుందని రోగుల నుంచి రక్త నమూనాలు సేకరించిన వెంటనే డ్రోన్ ద్వారా బీబీనగర్ ఏయిమ్స్కు పంపనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి : ఎంవీఐ హర్షవర్ధన్రెడ్డి

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో ఉత్తమ డ్రైవర్లను సన్మానిస్తున్న మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు

యాదగిరిగుట్ట, జనవరి 24 : రోడ్డు భద్రతా నిబంధ నలు పాటించి ప్రమాదర హిత డిపోగా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోకు తీర్చిదిద్దాలని మోటర్ వెహికిల్ ఇన్స్పె క్టర్లు హర్షవర్ధన్రెడ్డి, ప్రణీత్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాల్లో భాగంగా శుక్రవారం ఆర్టీసీ డిపో సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్టీసీ డిపోలో 26 ఏండ్లుగా ఎలాంటి ప్రమాదాలు చేయకుండా నడిపిన డ్రైవర్లు ఎస్డీ రషీద్, ఎస్బీ రెడ్డి, రమేశ్ను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజి నీర్ హనుమానాయక్, ముత్యాలు, మనోజ్కుమార్, జాకబ్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నీళ్లు నిల్వ ఉండకుండా చేయాలి : సీపీఎం

డ్రైనేజీ నీటి వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

బీబీనగర్, జనవరి 24 : మండలంలోని జమీలాపేట గ్రామం లోని బంధం వద్ద డ్రైనేజీ నీరు నిల్వ ఉండకుండా చేయా లని సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీని వాస్ అన్నారు. గ్రామ పరిధిలోని బంధం వద్ద పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టి మాట్లాడారు. రాయరా వుపేట గ్రామం నుంచి వచ్చే డ్రైనేజీ నీరు జమీలాపేట గ్రామ శివారులోని బంధం దగ్గర స్టోరేజీ అవుతున్నాయని, దీంతో మట్టి రోడ్డుకు అవతలి వైపున ఉన్న మంచినీటి బోరులోకి డ్రైనేజీ వాటర్ ఇంకి నీళ్లు కలుషితమవుతున్నాయన్నారు. ఆ నీటిని తాగి జమీలాపేట గ్రామస్తులు అనా రోగ్యానికి గురవుతున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరి ష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి రేసు రామచంద్రారెడ్డి, ఎర్రనోళ్ల లక్ష్మయ్య, పెద్దగొల్ల బాలయ్య, మడిపడిగె బాలరాజు, ఎర్రనోళ్ల ఈశ్వర్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

మోత్కూరు, జనవరి 24 : అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందిన పేద విద్యార్థులకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుంగపట్ల యాకయ్య శుక్రవారం స్టడీ మెటీరియళ్లు పంపిణీ చేశారు. నర్సింహ, అభి, శ్రవణ్ పాల్గొన్నారు.

ఆడపిల్లలు భారం కాదు

- అదనపు కలెక్టర్ గంగాధర్

ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్, అధికారులు

భువనగిరికలెక్టరేట్, జనవరి 24 : ఆడపిల్లలు భారం కాదని, భవితకు సోపానమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం, బేటీ బచా వో – బేటీ పడావో కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలికలు సమస్యలను అధిగ మించి ముందుకు వెళ్లడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైగింక వేధింపులు జరుగకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. మహిళలు, బాలికలకు ఏ సమస్య ఉన్నా సఖీ సెంటర్ 1098 సహాయక నంబర్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. డీసీపీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఆడపి ల్లలు పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదుగా లని, ఎవరిపై ఆధార పడకుండా స్వతంత్రంగా జీవించాలని సూచించారు. బాలికల దినో త్సవం సందర్భంగా వివిధ పాఠశాలల్లో నిర్వ హించిన వ్యాస రచన, ఆటల పోటీల్లో విజేత లకు బహుమతులను అందించారు. అనం తరం మిషన్ శక్తి – సామర్థ్య పోస్టర్లను ఆవిష్క రించి, జాతీయ బాలికా దినోత్సవ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్ర మంలో జడ్పీటీ సీఈఓ శోభారాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె, నర సింహారావు, డీపీఓ సు నంద, జిల్లా ఆశా ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీణ, సత్యవతి, సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూకంటి రవీందర్ అన్నా రు. స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాలలో జాతీయ బాలికల దినోత్స వాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూజారి వెంకటే శ్వర్లు, పీడీ పూల నాగయ్య కౌన్సిలర్ శమంతా రెడ్డి, పేరపు రాములు, పరిగెల రాములు, అధ్యాపకులున్నారు.

ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్రెడ్డి


ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్రెడ్డి

వలిగొండ, జనవరి 24 : రానున్న స్థానిక సంస్థల ఎన్ని కలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావా లని పార్టీ మండలా ధ్యక్షుడు తుమ్మల వెంకట్రెడ్డి పిలుపుని చ్చారు. మండలం లోని అరూరు గ్రామంలో శుక్ర వారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. 6 గ్యారెంటీల పేరుతో అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, గ్రామసభల పేరతో కాల యాపన చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు పనుమటి మమతానరేందర్ రెడ్డి, ఆకుల వెంకన్న, కొడితాల నాగరాజు, ఓరుగంటి స్వామి, మర్రి వెంకటేశం, జక్కిడి శ్రీని వాస్రెడ్డి, నగేశ్, శ్రీనివాస్, అజిత్, జింకల కృష్ణ, పాండాల శ్రీను, చిట్టెడి శ్రీనివాస్రెడ్డి పాల్గొ న్నారు.

అమ్మనబోలులో చోరీ

మోటకొండూర్, జనవరి 24 : మండలం లోని అమ్మనబోలు రామాలయంతో పాటు జడ్పీహెచ్ఎస్లో గురువారం రాత్రి చోరీ జరి గింది. గ్రామస్తులు, పోలీసుల వివరాలు.. గ్రామంలోని రామాలయంలో పూజారి ధర్మ పురి శోభన్కుమార్ రోజు మాదిరిగానే గురు వారం సాయంత్రం పూజ చేసిన అనంతరం ఆలయానికి తాళం వేసి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వెళ్లగా తాళం పగుల గొట్టి ఉండటంతో చోరీ జరిగినట్లు గ్రహించి గ్రామస్తులు, పోలీసులకు సమాచారం అందించాడు. అంతేకాకుండా రామాలయం వెనుకనున్న జడ్పీహెచ్ఎస్ సీసీ కెమెరాలను ధ్వంసం చేసి హార్డ్డిస్క్లను ఎత్తుకెళ్లారు. రామాలయంలో ఒక గ్రామ్ బంగారు ఆభ రణం చోరీకి గురైనట్లు పూజారి శోభన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగుల ఉపేందర్ పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గుండాల, జనవరి 24 : మండలంలోని పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో రూ.50 లక్ష లతో నూతన గ్రంథాలయ భవనాన్ని శంకు స్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని సంతకాల సేకరణ

చౌటుప్పల్, జనవరి 24 : నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని పట్టణ ఐద్వా మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరించారు. కేరళ రాష్ట్రం మాది రిగా రేషన్ దుకాణాల్లో 14 రకాల వస్తువు లను ఇవ్వాలని ఇంటింటికీ తిరిగి మహిళల నుంచి సంతకాలను సేకరించారు. అవ్వారు రామేశ్వరీ, సభ్యులు శారద, జయమ్మ, అండాలు, సుజాత, లావణ్య పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్, జనవరి 24 : పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్, డైరీని శుక్రవారం మండ లంలోని కొలనుపాక జడ్పీహెచ్ఎస్లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు అమరేందర్ రెడ్డి, మధుసూదన్, సోమరాజు, వేణుగో పాల్, జోసఫ్ తదితరులున్నారు.